# అద్దం

ఎన్నిసార్లు చెప్పినా బుద్ధిరాదా !

మనిషేనా అసలు ? లేక రాక్షసా ?

తనకి తాను తెలుసుకోగలుగుతుందేమో అని కొన్నాళ్లు సున్నితంగా ప్రవర్తించి చూశాడు. ఫలితం లేక పోయింది.

తరువాత నూటిగానే చెప్పాడు తన కిటువంటివి నచ్చవని. ఉహూఁ వినలేదు. బెదిరించాడు. దున్నపోతుమీద జడివానే అయింది. ఇక యీ మనిషినెలా లొంగదీసుకోడం ?

ఉహూఁ ఓ నవ్వు ఎక్కడవేసిన గొంగళి అక్కడేవుంది.

మళ్ళీ... పదేళ్ళ కాపురం, ఇద్దరు పిల్లల తల్లి.

పెద్ద కుటుంబం నుంచి వచ్చింది.

మరి - ఇదేం బుద్ధి ? పెళ్ళిచేసుకోగానే సరా ?

ఆడదైనా మొగాడైనా భాగస్వామి కోసం మారడం అలవరచుకోవద్దూ ? ఎవరి బతుకూ, పద్ధతీ వారిదే ఐనప్పుడు పెళ్ళిచేసుకొని మరో జీవిని ఏడిపించడం దేనికి. పైగా చదువుకుంది.? డిగ్రీలు తెచ్చుకొని ఏం లాభం. మనిషితో బ్రతకగలిగే వివేకం తెచ్చుకోవాలి కాని.

అమ్మ మనసు అతి మృదువంటారు. ఏదీ ఆ మాటలన్నీ సినిమా పాటలకే పరిమితమా ? వ్యవస్థ తనకెన్ని అధికారాలూ, ఆధిక్యతలూ ఇచ్చినా, తను వసంత కోసం ఎంత మారాడు.

ఆమెకు కంపెనీ ఉండదని క్లబ్బుకి వెళ్ళడం మానేశాడు. ఖరీదైన బట్టలు కుట్టించడం మానుకున్నాడు.

సినిమాలు కట్ చేసేశాడు. ఇంకా చాలా చేశాడు. వసంత కోరిందని కాదు. తనంతట తనే.. తెలుసుకొని న్యాయమనిపించి మారాడు.

అంతటికీ ప్రతిఫలం యిదా ?

భార్య ! మనసులో మనసంటారే ఏ కథ చదివినా. ఏ పుస్తకం తెరచినా ఇదేనా ?

అతి చిన్న విషయంలో ఆమె తన నెందు కంగీకరించదు ?

ఇవేళ తను వదిలేస్తే ఆమె యింత సుఖంగానూ జీవితం గడప గలుగుతుందా ?

ఆమెకు ఏం చూసుకొని యింతధీమా ? తను విడాకులిచ్చేస్తే ? ఇవ్వగలడా ?

కోర్టులో కారణం చెప్పాలి ?

వింటే.. నలుగురూ తనని చూసి నవ్వరూ..

పోనీ.. విడాకుల వరకూ వెళ్ళకుండానే పుట్టింటికి శాశ్వతంగా పంపించివేస్తే.. కొన్నాళ్ళకు కనువిప్పు కలుగుతుందేమో. ఏం లాభం.

కలిసి ఉండవలిసిన వయస్సులో విడిపోయి తలలు పండిపోయాక తప్పులు క్షమించుకొని కలిసి ఉంటే మాత్రం ఏ లాభం.

వసంతను పెళ్ళి చేసుకోవడంలో నిజంగా తను పొరపాటు చేశాడు.

అందగత్తె అని కాదు.

ఏమిటో అలాగా హఠాత్తుగా జరిగిపోయింది. ప్రమాదం లాగ. ఇప్పుడేం చేయాలి. ?

ఈ దినదిన నరకం నుంచి విముక్తి మార్గం ఏమిటి. హోట్‌హోమ్ స్వీట్ హోమ్ అయ్యే దారి ఏమిటి ? లీడ్ మి కైండ్లీ పీస్. ఎవరు చూపుతారు.

ఎవరు నడిపిస్తారు తనని అశాంతి నుంచి శాంతికి. ఎవరు ? ఎవరు ? ఎవరు ?

"విశ్వం ! " భుజంమీద చెయ్యిపడింది. రాఘవ !? "కథలు వ్రాసేవాళ్లు యిలా పెగ్గుమీద పెగ్గు తాగారన్నా అర్థముంది. నీకే మొచ్చింది.

"కథల్రాయడానికే త్రాగవలసివస్తే నిజ జీవితం జీవించడానికి ఎంత తాగాలో ? జీవితం కథా కాదు. సులభమూ కాదు."

నిషా నిజాలే పలికిస్తుంది. బరువైన డైలాగ్ చెప్పావు నీ కొచ్చిన కష్టమేమిటి?"

"ఆర్చేవాడివా తీర్చేవాడివా ?

"రెండూనూ. ఇప్పటికే మూడో పెగ్గు ముగించావు. వసంతకి తెలిసిందంటే.."

"ఏం తెలిస్తే ! ఛర్రున లేచాడు విశ్వం పౌరుషంగా. "అబ్బే. బాధ పడుతుందని అంతే..

బేరర్‌ని బిల్ తెమ్మని చెల్లించి విశ్వాన్ని సుఖంగా సురక్షితంగా టాక్సీలో తన గదికి తీసుకువెళ్ళాడు రాఘవ. అతను రచయిత. విశ్వానికి ఫ్యామిలీ ఫ్రండ్ కూడా.

రాఘవకి తెలివితేటలూ సమయస్ఫూర్తి వసంత

లౌక్యమూ కూడా ఉన్నాయి. మనిషిలోని మనిషిని పైకిలాగాలంటే ఏ మందు వెయ్యాలో తెలిసినవాడు కనుక – విశ్వం కూర్చున్నాక దీపం తగ్గించి నీలం వెలుగులో ఎర్రద్రవం అందించాడు. ఇద్దరూ రౌండ్స్ ప్రారంభించారు.

"ఇంతకీ వసంతా. నువ్వూ ఎందుకు పోట్లాడుకున్నారు." "మేము పోట్లాడుకోమ్".

"పోనీ.. నీకామెమీద ఎందుకు చాలా కోపం వచ్చింది ? సిగరెట్ అందించి, అంటించాడు.

"మనిషన్నవాడికి కోపంవచ్చి తీరాల్సినట్లు ప్రవర్తిస్తుంది. సహనాన్నికేనా హద్దులుండి తీరుతాయి కదా ?

"ఎంతమాట ? కొట్టగా కొట్టగా యినుమే విరుగుతుంది. మనిషి మనసుకి దిక్కేమిటి ?

"ఔనా, మరి వసంత నా ఫీలింగ్స్ పట్టించుకోవాలా వద్దా ? నే నెన్నాళ్ళనుంచి ఎంత ఫీలౌతున్నానో ! అంతకీ చెప్పాను కూడా".

"ఏ విషయంలో..?"

"వాసు విషయంలో...."

"వాసు అంటే మీ సుపుత్రుడేగా, ఏం జరిగింది"?

" రోజూ నేను ఆఫీసునుంచి వచ్చే సరికి స్వాగతంపలికే సన్నివేశం ఏమిటో తెలుసా ? వసంత, వాసునో, నీలిమనో శిక్షిస్తూ, ఇలాగా అలాగా కాదు. పిల్లల రెండు చేతులూ పట్టుకొని... తప్పించుకుందుకు వీలులేకుండా బంధించి వాళ్ళేడేస్తున్నా వినిపించుకోకుండా.. అబ్బ ! ఎంత భయంకరమైన విషయం!" తలపట్టుకున్నాడు విశ్వం.

"కొట్టిన చెయ్యే కోరు."

"స్టావ్ దట్ ట్రాష్. హృదయమున్న మనిషి తెలిసీ తెలియని వయసు పిల్లల మీద చెయ్యి చేసుకోదు. పైగా దండించేటప్పుడు ఆవిడ మాటలెలాగ ఉంటాయో తెలుసా? పక్క టెముక పెళపెళ మనగలదు గుండెల మీద గుద్దానంటే సోలన్నర రక్తం కక్కుకోవాలి. ఇలాగ. రాఘవా ! ఆవిడమాటలు వింటూంటే నాకు మెహం తిరిగేంత పని ఔతుంది.

" పిల్లలు బాగా అల్లరిచేస్తారా ?" అడిగాడు రాఘవ. "వాళ్ళ పిల్లలు" అని అతని ముఖంలోకి చూశాడు విశ్వం."

"ఇదన్న మాట నీ సమస్య"

" తెలిగ్గా చూడకు. వసంతని పుట్టింటికి తోలేసి పిల్లల్ని ఆయా సాయంతో నేనే పెంచకుందామనుకుంటున్నాను.

"తొందరపడకు. నీకు నేనో మార్గం ఆలోంచిస్తాను. ఇన్నాళ్ళూ ఓపిక పట్టిన వాడివి ఒక్కవారం చూడలేవూ."

లాస్ట్‌రౌండ్ అయింది. హఠాత్తుగా విశ్వం లేచాడు.

ఎదురుగా అద్దంలో ప్రతిబింబం.

ఆశ్చర్యంగా చూస్తూ నిలబడిపోయాడు.

"టాయిలెట్ ఔతావా "

"ఊహుం" తనని తాను చూసుకుంటూనే తల ఊపాడు. నా సమస్యకి పరిష్కార మార్గం"

"వారం పోయాక వస్తాను"

నమ్మలే నట్లు చూసింది వసంత. విశ్వమేనా

నీలిమ బుగ్గలమీద తట్లు ! అసలేపచ్చని రంగేమో. లేత చెక్కిళ్ళమీద ఎర్రగా వేళ్ళ గుర్తులు.

ఏదో అల్లరిచేసే ఉంటుంది.

"మమ్మీ..! డాడీ కొట్టారు.." వెక్కి వెక్కి ఏడుస్తోంది నీలిమ.

వసంత విశ్వం గదిలోకి నడిచింది నీలిమను వెంటబెట్టుకొని.

అతను నేరస్తుడిలా ఆమె వంక చూచాడు.

వసంత చిరునవ్వు నవ్వి అతనికి కనిపించేలా మళ్ళీ నవ్వి వెనక్కి వచ్చేసింది.

అరగంట గడవలేదు.

విశ్వం గదిలోంచి వాసు అరుపులు.

" కొట్టొద్దు.. అల్లరి చెయ్యను. డాడీ ప్లీజ్"

"షటప్.." విశ్వం అరుపు. చెళ్‌చెళ్ మన్న శబ్దాలు. వసంత పరుగెత్తుకువెళ్ళింది.

కొన్ని నిముషాలకు ..దభీమని తెరుచుకున్నాయి తలుపులు.

వాసు బయటకు నెట్టివేయబడి వసంత మీదపడి గోలగా ఏడుస్తూ ఆమెను చుట్టుకుపోయాడు.

వీపు మీద.. భుజాల మీద..చెంపల మీద ఎర్రగా దెబ్బల ఆనవాళ్ళు.

"డాడీ బెల్టుతో కొట్టారమ్మా !... నువ్వే మంచి దానివి కర్రతోనో, చేత్తోనో తప్ప బెల్టుతో కొట్టవు. అబ్బ, బెల్టుతో ఐతే ఎంత చుర్రుమంటాయి దెబ్బలు.. బాధతో గిలగిలలాడి పోసాగాడు వాసు.

వసంత యీ సారి చిరునవ్వు నవ్వలేకపోయింది. "నువ్వేం చేశావ్"

"డాడీ పెన్‌తో రాయబోయాను.. నిజంగా రాయలేదు మమ్మీ..రాయలేదు..."

వాసుని తీసుకొని విశ్వం గదిలోకి అడుగుపెట్టిందామె. అతను గుడ్డివాడిలా, చెవిటివాడిలాగా కూడా ఉండిపోయాడు.

వసంత వాసుతో ఇవతలకి వచ్చేసింది.

వాసు, నీలిమ పడుకునేవరకూ ఏడుస్తూనే ఉన్నారు. వాళ్ళ ఏడుపుతో వసంతకి ఏమీతోచ లేదు. మర్నాడు సాయంత్రం..

వాసూ, నీలిమ ఆడుకుంటున్నారు.

విశ్వం వస్తూనే 'ఏం, చదువూ సంధ్యా లేదా? ఎప్పుడు ఆటలేనా " అంటూ కేక వేశాడు.

"ప్లే వైల్ యు ప్లే అని...."

"నోర్ముయ్" గద్దించాడు విశ్వం. "ముందు లోపలికి పదండి."

వసంత ఆ అరుపుకి అదిరిపడింది.

అతను యిద్దరు పిల్లల్నీ రెక్కపట్టుకొని తనగదిలోకి బరబరా యీడ్చుకెళ్ళి నిన్నటిలాగే.

అరుపులు.. పెడబొబ్బలు. దెబ్బల దబదబలు.

ఆమెకు ప్రవేశానుమతి లేకపోయింది.

ఎలాగో కన్నీళ్ళు ఆపుకుంటూ ఆ తలుపులు ఎప్పుడు తెరుచుకుంటాయా పిల్లల్ని తప్పిద్దామని అగ్నిజ్వాలల మధ్య నిలుచున్నట్లు గది యివతల నిలుచుంది. ఛెళ్ళు ఛెళ్ళున దెబ్బలు.

కెవ్వున కేకలు. గొల్లున గోల.

ఆ తలుపులు విరగ్గొట్టి పిల్లల్ని ఆ రాక్షసుడి నుంచి రక్షించుకుందామన్నంత ఆవేశం ఆమెలో పిల్లలు వచ్చి ఆమెకు చుట్టుకు పోయారు.

"మమ్మీ ! ఇంక మరి యివాళ నువ్వు కొట్టవుగా !

డాడీ కొట్టేశారు. అందుకని .. మమ్మల్ని నువ్వు కొట్టొద్దు మమ్మీ." ఇంక ఆమె కన్నీళ్లు ఆగలేదు. నోట మాట రాలేదు.

ఆమెకి విశ్వం వైఖరి ఎంత మాత్రమూ అర్థం కావడంలేదు. రాత్రులుగది తలుపులు తీసే ఉన్నా విశ్వం గదిలోకి వెళ్ళడం లేదామె. ఆమెకితను రాక్షసుడిలా కనివిన్పిస్తున్నాడు. అతన్ని చూడాలంటేన్నే భయం వేస్తోంది.

వారం రోజులు - ఏడు సాయంత్రాలూ ఏ మార్పు లేకుండా నరిగ్గా ఒకేలా జరిగిపోయాయి. ఇక వసంత సహనం పూర్తిగా నశించిపోయింది. ఆ సాయంత్రం విశ్వం వచ్చేసరికి పిల్లలిద్దరూ వరండాలో లేరు

"వాసూ, నీలిమా" అరిచాడు. వాళ్ళు రాలేదు.

వసంత వచ్చింది. "దేనికీ. ఏం ? ఇంకా వాళ్ళలో ఏ కొంచెమో ప్రాణం మిగిలి ఉంటే తీసేద్దామనా ? వీల్లేదు. వాళ్ళ వొంటి మీద దెబ్బపడడానికి వీల్లేదు."

" నువ్వెవరివి ? వాళ్ళనిపాడు చేస్తుంది నువ్వే. ఓ డిసిప్లేనూ లేదు. ఏమీ లేదు" గట్టిగా అన్నాడు విశ్వం.

ఈ మనిషికున్నట్టుండి ఏ దయ్యం పట్టింది. నోరులేని పిల్లల్ని కొట్టడానికి చేతులెలా వస్తాయో

"ఇలాగ అయితే వాళ్ళెంతో కాలం దక్కరు. నేను పిల్లల్ని తీసుకొని మా వాళ్ళింటికి వెళ్ళపోతాను, వాళ్ళ క్షేమం కోసం.."

" వాళ్ళు నా పిల్లలు, నా యిష్టం."

"వీల్లేదు.." అరిచింది వసంత. అప్పటికే "వాళ్ళు పిల్లలు" అని అతని ముఖంలోకి చూశాడు

విశ్వం."

"ఇదన్న మాట నీ సమస్య"

" తేలిగ్గా చూడకు. వసంతని పుట్టింటికి తోలేసి పిల్లల్ని ఆయా సాయంతో నేనే పెంచకుండా మనుకుంటున్నాను.

"తొందరపడకు. నీకు నేనో మార్గం ఆలోంచిస్తాను. ఇన్నాళ్ళూ ఓపిక పట్టిన వాడివి ఒక్కవారం చూడలేవూ."

"చూడగలను.."

లాస్ట్‌రౌండ్ అయింది.

హఠాత్తుగా విశ్వం లేచాడు.

ఎదురుగా అద్దంలో ప్రతిబింబం.

ఆశ్చర్యంగా చూస్తూ నిలబడిపోయాడు.

"టాయిలెట్ ఔతావా "

"ఊహుం" తనని తాను చూసుకుంటూనే తల ఊపాడు."

"లెలా ఉన్నావో తెలుసా !"

" ఎదురుగా అద్దం వుంది.."

" మరి ?"

"ఏమీ లేదులే.." త్వరత్వరగా తల దువ్వుకొని ఇంత పౌడరు రాసుకున్నాడు.

" నా సమస్యకి పరిష్కార మార్గం"

"వారం పోయాక వస్తాను"

గుడ్‌నైట్ చెప్పాడు విశ్వం.

రాఘవకి చిత్రంగా అనిపించింది.

ఏమిటి మనిషి ?

నిషావల్ల యిలాగ ప్రవర్తించాడు ? ఆలోచనలో పడిపోయాడు.

'నమ్మలే నట్లు చూసింది వసంత.

ఇతను విశ్వమేనా

నీలిమ బుగ్గలమీద తట్లు ! అసలేపచ్చని రంగేమో.

లేత చెక్కిళ్ళమీద ఎర్రగా వేళ్ళ గుర్తులు.

ఏదో అల్లరిచేసే ఉంటుంది.

"మమ్మీ.. డాడీ..కొట్టారు.." వెక్కి వెక్కి ఏడుస్తోంది నీలిమ.

వసంత విశ్వం గదిలోకి నడిచింది నీలిమను వెంటబెట్టుకొని.

అతను నేరస్తుడిలా ఆమె వంక చూచాడు.

వసంత చిరునవ్వు నవ్వి అతనికి కనిపించేలా మళ్ళీ నవ్వి వెనక్కి వచ్చేసింది.

అరగంట గడవలేదు.

విశ్వం గదిలోంచి వాసు అరుపులు.

" కొట్టొద్దు.. అల్లరి చెయ్యను. డాడీ ప్లీజ్

"షటప్.." విశ్వం అరుపు. ఛెళ్‌ఛెళ్ మన్న శబ్దాలు.

వసంత పరుగెత్తుకువచ్చింది.

గది తలుపులు తెరుచుకోలేదు. కొన్ని నిముషాలకు ..

దభీమని తెరుచుకున్నాయి తలుపులు.

వాసు బయటకు నెట్టివేయబడి వసంత మీదవడి గోలగా ఏడున్నా అమెను చుట్టుకుపోయాడు.

వీపు మీద.. భుజాల మీద..చెంపల మీద ఎర్రగా దెబ్బల ఆనవాళ్ళు.

"డాడీ బెల్టుతో కొట్టారమ్మా !... నువ్వే మంచి దానివి కర్రతోనో, చేత్తేనో తప్ప బెల్టుతో కొట్టవు. అబ్బ బెల్టుతో ఐతే ఎంత చుర్రుమంటా యి దెబ్బలు.. నా బాధతో గిలగిలలాడి పోసాగాడు శేఖరం.

వసంత యీ సారి చిరునవ్వు నవ్వలేకపో యింది.

"నువ్వేం చేశావె"

"డాడీ పెన్‌తో రాయబోయాను.. రాయలే దు. నిజంగా రాయలేదు మమ్మీ..రాయలేదు..."

వానుని తీసుకొని విశ్వం గదిలోకి అడుగుపెట్టిందావె. అతను గుడ్డివాడలా, చెవిటివాడలాగా కూడా ఉండిపోయాడు.

వసంత వాసుతో ఇవతలకి వచ్చేసింది.

వాసు, నీలిమ పడుకునేవరకూ ఏడుస్తూనే ఉన్నారు. వసంతకి ఏమీతోచలేదు. వాళ్ళ ఏడుపుతో పనితోచలేదు......

మర్నాడు సాయంత్రం..

వాసూ, నీలిమ ఆడుకుంటున్నారు.

విశ్వం వస్తూనే 'ఏం, చదువూ సంధ్యా లేదా? ఎప్పుడు ఆటలేనా " అంటూ కేక వేశాడు.

"ప్లే వైల్ యు ప్లే అని...."

"నోర్మూయ్" గద్దించాడు విశ్వం. "ముందు లోపలికి పదండి."

వసంత ఆ అరుపుకి అదిరిపడింది.

అతను యిద్దరు పిల్లల్నీ రెక్కపట్టుకొని తనగదిలోకి బరబరా యీడ్చుకెళ్ళి నిన్నటిలాగే.

అరుపులు.. పెడబొబ్బలు. దెబ్బ దబదబలు.

ఆమెకు ప్రవేశానుమతి లేకపోయింది.

ఎలాగో కన్నీళ్ళు ఆపుకుంటూ ఆ తలుపులు ఎప్పుడు తెరుచుకుంటాయా పిల్లల్ని తప్పిద్దామని అగ్నిజ్వాలల మధ్య నిలుచున్నట్లు గది యివతల నిలుచుంది.

కెవ్వున కేకలు. గొల్లున గోల.

ఛెళ్ళు ఛెళ్ళున దెబ్బలు.

ఆ తలుపులు విరగ్గొట్టి పిల్లల్ని ఆ రాక్షసుడి నుంచి రక్షించుకుందామన్నంత ఆవేశం ఆమెలో..

అసహనం.

పిల్లలు వచ్చి ఆమెకు చుట్టుకు పోయారు.

"మమ్మీ ! ఇంక మరి యివాళ నువ్వు కొట్టవుగా !

డాడీ కొట్టేశారు. అందుకని .. మమ్మల్ని నువ్వు కొట్టదు మమ్మీ.

ఇంక ఆమె కన్నీళ్లు ఆగలేదు.

నోట మాట రాలేదు.

ఆమెకి విశ్వం వైఖరి ఎంత మాత్రము అర్థం కావడంలేదు. రాత్రులుగది తలుపులు తీసే ఉన్నా విశ్వం గదిలకి వెళ్ళడం లేదామె. ఆమెకితను రాక్షసుడిలా కనిపిస్తున్నాడు.

అతన్ని చూడాలంటేన్నే భయం వేస్తోంది.

వారం రోజులు – ఏడు సాయంత్రాలూ ఏ మార్పు లేకుండా సరిగ్గా ఒకేలా జరిగిపోయాయి.

ఇక వసంత సహనం పూర్తిగా నశించిపోయింది.

ఆ సాయంత్రం విశ్వం వచ్చేసరికి పిల్లలిద్దరూ వరండాలో లేరు " వాసూ, నీలిమ" అరిచాడు.

వాళ్ళు రాలేదు.

వసంత వచ్చింది. "దేనికీ"

" వాళ్ళేరీ ?"

"ఏం ? ఇంకా వాళ్ళలో ఏ కొంచెమూ ప్రాణం మిగిలి ఉంటే తీసేద్దామనా ? వీల్లేదు. వాళ్ళ వొంటి మీద దెబ్బపడడానికి వీల్లేదు.

" నువ్వెవరివి ? వాళ్ళనిపాడు చేస్తుంది నువ్వే. ఓ డిసిప్లేనూ లేదు. ఏమీ లేదు" గట్టిగా అన్నాడు విశ్వం.

ఈ మనిషికున్నట్టుంది ఏ దయ్యం పట్టింది.

నోరులేని పిల్లల్ని కొట్టడానికి చేతులెలా వస్తాయో !

"ఇలాగ అయితే వాళ్ళింతో కాలం దక్కరు. నేను పిల్లల్ని తీసుకొని మా వాళ్ళంటికి వెళ్ళపోతాను. వాళ్ళ క్షేమం కోసం..

" వాళ్ళు నా పిల్లలు, నా యిష్టం."

"వీల్లేదు.." అరిచింది వసంత. అప్పటికే ఆమె కన్నీటి పర్యంతం అయింది.

" నా అనుమతి లేకుండా వాళ్ళేకాదు, నువ్వూ గుమ్మం దాటడానికి అధికారం లేదు. తెలుసుకో." వసంత బిగ్గరగా ఏడవ సాగింది.

"నన్నూ పిల్లల్నీ యిలా చిత్రవధ చేసేకన్నా ఒక్కసారి నరికి పోగులు పెట్టి చూసుకుంటూ మురిసిపోండి. నా కంఠంలో ప్రాణం వుండగా వాళ్ళని మీ గదిలోకి కత్తుల బోనులోకి వదలనుగాక వదలను." దుఃఖంలో వెక్కిపడుతూ అంది వసంత.

ఆమె ముఖంలోకి ఒకసారి చూసి తన గదిలోకి నడిచాడు విశ్వం. ముఖం కడుక్కుని బట్టలు మార్చుకుని కుర్చీలో కూర్చున్నాడు.

వసంత వచ్చింది కాఫీ పట్టుకొని.

" అధికారంతో మమ్మల్నిక్కడ నరక యాతనలు పెట్టదలచుకున్నారా?" సూటిగా అడిగింది.

"నేను నిన్ను ఎన్నడూ కొట్టిన జ్ఞాపకంలేదు"

నా పిల్లల్ని కాక నన్ను కొడితే నేనుబాధ పడేదాన్ని కాను."

" వాళ్ళు నీ పిల్లలేనా" ఆమె మౌనం దాల్చింది. మళ్ళీ ఆదే ప్రశ్న వేశాడు. హటాతుగా అతని స్వరంలోకి చాలా మార్దవం వచ్చింది .. " వసంతా.. వాళ్ల నీ పిల్లలూ, నా పిల్లలూ.. మన పిల్లలు. ఔనా?"

ఆమె ఆశ్చర్యంగా చూసి తల ఊపింది.

"వాళ్ళని నేను కొడితే నువ్వు బాదపడ్డావు. ఈ కొద్దిరోజులకే నువ్వు చాలా మారిపోయావు. మరి నువ్వు వాళ్ళని కొట్టే దానివి.. అప్పుడు నేను నీలాగ యింకా ఎక్కువే ఏమో ఎంత హింస అనుభవించే వాడినో ఆలోచించగలిగావా?" సిగ్గుపడింది వసంత. "ఒక్క షరతుకి ఒప్పుకుంటే" మెల్లగా అన్నాడు.

" ఏమిటి ? ఆతృతగా చూసింది వసంత.

" పిల్లల్ని సున్నితంగా పెంచాలి పువ్వులలాగ. శిక్షణకీ, శిక్షకీ మధ్య చాలా భేదం ఉంది. శిక్షణ అలవరచు కాని దానికి పరికరం శిక్ష మాత్రం కాదు ఏం ? " "అలాగే "

"రైట్..నువ్వెళ్ళి పిల్లల్ని తీసుకురా .."

బెరుగ్గా చూసిందామె

నవ్వాడతను "భయపడకు. వాళ్ళను నేనెన్నడూ కొట్టలేదు. కొట్టను. కొట్టలేను కూడా. వాళ్ళకి చాలా స్వీట్స్ బాకీ పడ్డాను.

అన్నట్లు. వసంతా! వాసూ, నీలిమా ఎంత చక్కగా అర్థం చేసుకొని నటించగలి గారనుకున్నావు. తగిన శిక్షణ ఉంటే వాళ్ళూ నటనలో కూడా చాలా రాణిస్తారు. వాళ్ళ తెలివితేటల వల్ల కాకపోతే మా నాటకం యింత చక్కగా ప్రయోజనకరంగా ముగిసేదా ?"

"డాడీ !" "డాడీ !" ఇద్దరూ .. కిలకిల నవ్వుతూ విశ్వం రెండు చేతులు పట్టుకున్నారు. వసంత తెల్లబోయి చూస్తోంది. ఎదురుగా అద్దం.


విశ్వానికి నవ్వు, సంతోషము కలిగాయి.

అద్దం చక్కటి ఊహలనూ, ఉపాయాలనూ సూచించగలదు. మనిషి గ్రహించగలిగితే.

సమాప్తం.

---

**పాఠకులకు అభిమాన రచయితలు ఉండడం అరుదూ కాదు, ఆశ్చర్యమూ కాదు. వారు తమ అభిమానాన్ని రకరకాలుగా ప్రకటిస్తూనూ ఉంటారు. అయితే "మాష్టారూ ! మీ రచనలంటే నాకు చిన్నప్పటి నుంచీ చాలా ఇష్టం. అది తెలుపుకుందుకు మీ కథల సంపుటి ఒకటి వేయదలుచుకున్నాను." అంటూ వినూత్నమైన, సరియైన విధానంలో తన అభిమానాన్ని "హోమియో వైద్య రత్న", సినీ, రంగస్థల నటులు, రచయితా, సాహితీ సమాఖ్య వ్యవస్థాపకులు అయిన ఒక గొప్పవారు తమ అభిమానాన్ని ప్రకటించారంటే అది ఆ పాఠకుని సంస్కారానికీ అత్యున్నత స్థాయికీ అద్దం పడుతుంది. అలాగే ఆ రచయిత రచనా జీవితాన్నీ ధన్యంచేస్తుంది.**



రంగస్థల నటుడిగా, మోటూరి శ్రీ రామకృష్ణ

**ఆ రచయితనైన నేను అతి సామాన్యుణ్ణి. ఈ కథల సంపుటిని ఆ విశిష్ట వ్యక్తికి అంకితం చేస్తూ నేను గొప్పవాడినవుతున్నాను.**

**ఇది డా॥ మోటూరి శ్రీరామకృష్ణ, డా॥ మోటూరి పద్మావతి దంపతులకు హృదయ పూర్వకంగా అంకితం.**

ఇచ్ఛాపురపు రామచంద్రం

రచయిత.